"ఈయనే నండీ, మా అన్నగారి అబ్బాయి ప్రభాకరం, ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంటులో పనిచేస్తున్నాడు" అని నా వైపు తిరిగి "వీరు సాంబశివరావుగారు. రిటైర్డ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్" అంటూ మమ్మల్ని ఒకరినొకరికి పరిచయం చేశాడు బాబాయి.

"నమస్కారమండీ" అన్నాను నేను.

ఆయన ప్రతి నమస్కారం చేస్తూ, "రండి బాబూ, లోపలకు" అంటూ హాలులోనికి దారితీశారు. మేము ఆయన వెనకే లోనికి వెళ్లి అక్కడ సోఫాలో కూర్చున్నాం.

"ఇప్పుడే వస్తా"నని మాతో చెప్పి ఆయన లోపలకు వెళ్లి మళ్లీ రెండు నిముషాలలో తిరిగి వచ్చారు. బాబాయీ, ఆయనా ఏవో కుశల ప్రశ్నల్లో పడ్డారు.

కాస్సేపట్లో చక్కగా అలంకరించుకున్న యువతిని వెంట బెట్టుకొని ఒక ముసలావిడ అక్కడకు వచ్చింది.

"కూర్చోమ్మా"అని "మా అమ్మాయి సరోజ. ఇది మా ఆవిడ" అంటూ వాళ్లిద్దరినీ పరిచయం చేశారు సాంబశివరావుగారు.

ఆ అమ్మాయి సిగ్గుపడుతూ ఆయన ప్రక్కనే ఉన్న సోఫాలో కూర్చుంది. కొద్ది క్షణాలు ఆమె వంక చూస్తూండిపోయాను. ఆమెలో ఏదో గొప్ప ఆకర్షణ ఉందనిపించింది నాకు. నేను మొదటిసారిగా చూసిన అమ్మాయి ఇంత అందగత్తె కావడం నా అదృష్టం అనిపించింది. "ఏమైనా అడగదల్చుకుంటే అడుగు బాబూ" అన్నారు ఆయన. సంకోచిస్తూనే "ఎంతవరకు చదువుకొన్నారు" అని ప్రశ్నించాను. నా గొంతు నాకే ఏదో వింతగా వినిపించింది. గొంతులో ఎందుకో కొంచెం వణుకు.

ఆమె మెల్లగా తలఎత్తి "ఇంటర్ పాస్ అయి మానివేశా" నంది. "ఈ సంవత్సరం పెళ్లి చేయాలని మేమే చదువు మాన్పించాం నాయనా! కావాలనుకొంటే పెళ్లయిన తరువాతయినా చదువుకోవచ్చుగదా!"అన్నారు వాళ్లమ్మగారు.

నేను తలూపేను.

ఇంకా ఆమె నడగవలసిన ప్రశ్నలేవీ నాకు తట్టలేదు. ఇంతలో లోపలనుండి ఒకావిడ టిఫిన్లు, కాఫీలు తీసుకొచ్చారు. షుమారు ముప్ఫయ్యేళ్లుండవచ్చు ఆమెను చూపించి "మా పెద్దకోడలు" అని చెప్పారు ముసలాయన. పెద్దబ్బాయి ఆఫీసుకూ, చిన్నతను కాలేజీకి వెళ్లినట్లూ కూడ ఆయనే చెప్పారు. కాఫీలు తీసుకోవడం అయ్యాక, "అమ్మాయిని లోపలకు తీసికెళ్లండమ్మా" అన్నాడు బాబాయి. ఆడవాళ్లంతా లోపలకు వెళ్లిపోయారు మరి పదినిముషాలు అవీ, ఇవీ మాట్లాడక "మరి మేము శలవు తీసుకొంటామండీ" అంటూ లేచాడు బాబాయి.

"మీ అభిప్రాయం తెలియజేసే మిగతా విషయాలు మాట్లాడుకోవచ్చు" అన్నారు సాంబశివరావుగారు.



# ఎక్కడుంది లోపం?

సి.వి. సూర్యనారాయణమూర్తి

"అలాగేనండీ. మీకు ఉత్తరం రాస్తాం. తరువాత మా అన్నగారితో మీరు వచ్చి మాట్లాడవచ్చు'' అన్నాడు బాబాయి.

అలా అనడం ఆమె అర్హతను తక్కువ చేయడం అనిపించింది నాకు "ఎందుకు బాబాయ్! ఇపుడే చెప్పేయు వచ్చు. సరోజ నాకు నచ్చింది. తప్పక చేసుకొంటాను" అన్నాను నేను.

"అయితే కట్నం విషయం అవీ మాట్లాడటానికి''...అని ఆయన అంటూండగానే

"అటువంటివేమీ మీరు పెట్టుకోకండి. కట్నం తీసుకొని పెళ్లి చేసుకోవడం నాకిష్టం లేదు'' అన్నాను. బాబాయి తెల్లబోయి నావంక చూస్తున్నాడు. నేను అప్రయత్నంగా లోపల గదిలోకి చూశాను. సరోజ కన్పిస్తుందేమోనని. బహుశా తలుపు వెనక ఉండి వుంటుంది. కనిపించలేదు.

"చాల సంతోషం బాబూ. మంచి రోజు చూసుకొని వచ్చి మీ నాన్నగార్ని కలుసుకొంటాను''అన్నారు ఆయన.

నేను శలవు తీసుకొని బయట పడ్డాం.



వెంటనే అందుకొన్నాడు చిన్నాన్న.

"ఏరా! నీకు బుద్ధుందా? ఆ అమ్మాయికు వచ్చిందే అనుకో.

అంత వెంటనే ఆ మాట నువ్వే చెప్పెయ్యాలా? పైగా కట్నం అక్కరలేదని అంత ప్రగల్భంగా చెప్పావు. దాని ఫలితమేమిటో ఆలోచించావా? నీ మీద అన్నయ్యా, వదినా ఎన్ని ఆశలు పెట్టుకొన్నారో తెలుసా?'' విరుచుకు పడ్డాడు నా మీద.

ఈ విషయాలన్నీ నాకు బాగానే తెలుసు. ఎటొచ్చీ తెలియనిదల్లా, వీళ్లందరినీ కాదని నా ఆశయం ఎలా నెరవేర్చుకోవాలనేదే

నాలుగేళ్ళ నా కాలేజీ జీవితంలోనూ, ఆ తరువాత రెండేళ్ల ఉద్యోగ జీవితంలోనూ నాలో అనేక ఆశయాలు ఏర్పడ్డాయి.

నేటి రచయితుల ఘాటైన రచనలుచదివి కట్నాలు ఈ నాటి దురాచారాలలో ఒకటనీ, వాటిని నిర్మూలించటానికి నా లాంటి యువకులు ఎవరికి చేతనయిన కృషి వారు చేయాలనీ నమ్మాను. అందుకు చేయవలసిన త్యాగాలకు సిద్ధంగానే ఉన్నాను. ఎటొచ్చీ ఈ విషయంలో పెద్దలను అంగీకరింప చేయడమే కష్టమని నాకు తెలుసు. అందుకే అన్నాను చిన్నాన్నతో "బాబాయ్! ఈ విషయంలో నువ్వే నాకు సాయంచెయ్యాలి యింట్లో ఎలా చెప్పాలో తెలియక డైరెక్టుగా వాళ్లముందే ఆ మాట చెప్పాను. నాన్నను ఒప్పించగలవాడవు నువ్వే''అని ఆ విషయంపట్ల నా అభిప్రాయాలూ, నిర్ణయాలూ, నాకు చేతనయినంత వివరంగా చెప్పాను.

ఏమనుకున్నాడో ఏమో బాబాయి. "ఒరేయ్! నువ్వేదో సాంఘిక సంస్కర్తవు కావాలని ఇలా చేస్తున్నట్లున్నావు. దీనివల్ల సంఘానికి ఏమి జరిగినా జరక్కపోయినా ముందు నష్టపోయేది మీ కుటుంబం. నీ చదువు కోసం మీ వాళ్లు అనేక అవసరాలను కూడా వదులుకొని నీకు ఖర్చు పెట్టారనీ, మీకు వెనకేమి చెప్పుకోదగ్గ ఆస్తి లేదనీ నీకు తెలియని విషయంకాదు నీకు పెళ్లి కావలసిన చెల్లెలూ, చదువుకోవలసిన తమ్ముళ్లూ వున్నారు. వాళ్ల పట్లనీ బాధ్యత నేను గుర్తు చేయనవసరం లేదనుకొంటాను..."

"ఆ బాధ్యతలు నేను తీసుకోకపోతేగదా! తమ్ముళ్ల చదువూ, చెల్లెలి పెళ్లీ విషయాలలో నాన్నగారి బాధ్యతలన్నీ నావిమాత్రం కావా బాబాయ్! చెల్లెల్ని కూడ కట్నం

# ఎక్కడుంది లోపం ?

తీసుకోనివాడికే ఇచ్చి చేయాలని నా ఉద్దేశ్యం" అన్నాను నేను.

"సరేరా! నీ యిష్టం. కాని నీలాగ నీ చెల్లికికూడ ఎవరో దొరుకుతారని ఆశించడం ఆమె భవిష్యత్తుపట్ల "రిస్క్" తీసుకోవటమే అవుతుంది. అవసరమైతే ఏదో విధంగా తెచ్చియిస్తాంగానీ, నీ ఆదర్శాలకోసం దాని భవిష్యత్తును పణంగా పెట్టములే, నువ్వు అడిగినట్లు నీ అర్థంలేని పట్టుదల సంగతి మీ యింట్లో చెపుతాను. తరువాత నీ ఖర్మ" అన్నాడు. ఆయనకెంత చికాకు కల్గిందో తెలుస్తూనే ఉంది.

నేను ఎదురుచూడని విధంగా మా నాన్న గారు ఆ విషయాన్ని అసలు సీరియస్‌గా తీసుకొన్నట్లే కనిపించలేదు. మరునాడు నన్ను చూసినపుడు "ఏమిటోయ్! కట్నం వద్దన్నావుట? అంతంత ఆదర్శాలు నీకున్నట్లు మాకు తెలియనే తెలియదే?" అన్నారు కొంచెం నవ్వుతూ. అందులో వ్యంగ్యం ఎంతో అంచనా వేయడం కష్టం.

"నాన్నా! నేను ఉద్యోగం చేస్తున్నాను కదా! తమ్ముళ్ల చదువూ, చెల్లెలి పెళ్లి"... అంటూ ఏదో చెప్పబోయాను.

"ఆ విషయాలేవీ నువ్వు ఆలోచించకు. నీకు ఎలా సంతోషమైతే అలా చెయ్యి." అన్నారు నాన్న. ఆయన అంత సీరియస్‌గా ఎప్పుడూ మాట్లాడరు. నేనేదో గిల్టీగా ఫీలవుతున్నాను. యీ ఆదర్శం నా హక్కు కాదేమో ననిపిస్తోంది.

"మీకు కష్టం కల్గించిఉంటే క్షమించండి నాన్నా!" అన్నాను బాధగా.

"లేదు ప్రభాకరం. యీ కట్నాలు అవీ ఉండాలని నేనూ కోరుకోవడంలేదు. నిన్ను చదివించింది ఏదో కట్నం తెస్తావన్న ఆశతో కాదు. అది మా బాధ్యత కనుకనే చేశాం. కాకపోతే అందరిలాగే మనమూ ఉంటే, నీకు సంతోషంగానే కట్నం ఇచ్చేవాళ్లు ఉన్నారు. దానితో మన సమస్యలు కొన్ని తీరగలవు కూడాను. పోనీయ్, సరస్వతికి మాత్రం నీలాంటి ఆదర్శంగల యువకుడు దొరకకూడదా అదృష్టం ఉంటే? నిన్ను నిర్బంధించి కట్నం తెమ్మనేటంత కుసంస్కారం నాకు లేదు. ఇంక మిగతా బాధ్యతలంటావా! నీవు చేయగలిగినది చెయ్యి. ఎవరి అదృష్టం ఎలా ఉంటే అలా జరుగుతుంది... ఆ, మర్చిపోయాను. ముహూర్తం పెట్టుకోమని సాంబశివరావుగార్కి కబురంపించాను మీ చిన్నాన్నచేత" అన్నారు.

నాన్నగారి విశాల హృదయానికి మనసులోనే జోహారులర్పించాను. నేను చేసినదానికంటే ఆయన దాన్ని అంత తేలికగా తీసుకోవటమే చాలగొప్పగా అనిపించింది నాకు.

ఇకపోతే మా అమ్మకూ, అక్కచెల్లెళ్లకూ నా నిర్ణయం చాల బాధనూ, నిరాశనూ కల్గించిందని గ్రహించడానికి ఎంతో సేపు పట్టలేదు. అమ్మ ఎంతో ప్రేమగా నా బుద్ధిలేనితనాన్ని నాకు తెలియచెప్పింది.

"ఒరేయ్ అక్క, చెల్లెలు కూడా ఆడబడుచు లాంఛనాలకోసం ఆశపడుతున్నారా. అయినా నీ కిదేం బుద్ధిరా! వాళ్లేమైనా గతిలేనివాళ్ళా! నీ దయాధర్మాలకోసం అర్థించారా! యివ్వగల్గిన వాళ్ళ దగ్గర కట్నం పుచ్చుకొంటే తప్పేమిట్రా?'

ఈ సమస్యలన్నీ ఎదురౌతాయని నాకు ముందే తెలిసినా, అవి ఎదుర్కొంటున్నప్పుడు వాళ్లకే సమాధానమూ చెప్పలేకపోయాను. నేను కట్నంఅయితే వద్దన్నానుగానీ, వాళ్ళు ఆశిస్తున్న లాంఛనాలు అర్థంలేనివని చెప్పే అధికారం నాకు లేదనిపించింది. నేనే వాళ్లకు లాంఛనాల నిమిత్తం డబ్బు ఇస్తానని చెప్పాను.

"చాల్లే! నువ్వు ఇవ్వడంకోసమేనా ఏమిటి? నువ్వు ఇస్తే అది లాంఛన మెలా అవుతుంది?" అంది సరస్వతి.

ఈ విషయాలన్నీ తెలిసి అసలు పెళ్లికి తను రావటంలేదని రాసిందట అక్కయ్య.


డా. పి.వి.కె. రావ్, B.A., సెక్స్ స్పెషలిస్ట్



వైద్యవిద్వాన్ — వైద్యాచార్య హస్తప్రయోగం, నరముల బలహీనత, అంగము చిన్నదగుట, శీఘ్రస్ఖలనము, శుక్లనష్టము, సుఖరోగములకు, మానసిక వ్యాధులకు శాస్త్రీయ చికిత్స, విదేశి యంత్రములతో ప్రత్యేకచికిత్స, పోస్టుద్వారా కూడా చికిత్స గలదు.

**రావుస్ క్లినిక్**

టి. వి. రోడ్, తెనాలి. ఫోన్ : 700.



**మీకు సంతానం లేదా ?**



ఆపరేషన్, యితర వైద్య చికిత్సలచె నిరాశ చెందిన సోదరీమణు లనేకులు మా సలహాలచే సంతానవంతులయి యిచ్చిన యోగ్యతా పత్రములు గలవు. స్త్రీ పురుష వంధ్యాదోష నివారణ నిపుణులు.

ఉచిత వివరములకు

శ్రీ నాగార్జున మూలిక కుటీరం

రైల్వేస్టేషన్ వద్ద, రామాలయం వీధి, తెనాలి - 2.



**ఋతుక్రమం ఆలస్యమైతే ?**

విచారపడవద్దు ప్రఖ్యాతిగాంచిన "దేవిపిల్సు" వాడండి

'దేవి పిల్సు ముఖ్యంగా ఆలస్యమైన, క్రమముగాకాక పోయిన, బాధతోకూడిన, లేక ఆగిపోయినబహిష్టకుదేవిపిల్సు బాగుగ గుణమిచ్చును




1 అల్పసందర్భములలోను శీఘ్రముగాను, అమోఘము గాను పనిచేయును...
2 ప్రస్తుతిలేనటు ఆరోగ్యమునకు ఎట్టిహాని కలిగింపదు

FULL COURSE 28 TABLETS Rs.11/-
HALF COURSE 14 TABLETS Rs.6.50

ప్రతిచోటదొరకును

Mfrs:- SEENU & CO., MADRAS-21

Avilable at all leading Chemists & Druggists.

యివన్నీ తెలిసో, తెలియకో పెళ్లి ముహూర్తం ఇంకా వారంరోజు లుండనగా మాయింటికి వచ్చారు సాంబశివరావుగారు. మాటలలో అన్నారు మా అమ్మతో, "అమ్మా! అబ్బాయి కట్నం వద్దన్నాడనిగాని లేకపోతే మా శక్తికొద్దీ ఇచ్చేవాళ్లమే గదా! దానికీ ఇతర లాంఛనాలకూ సంబంధమేమిటి! ఆడ బడుచుల, అత్తగారి లాంఛనాల నిమిత్తం యీ రెండువేలూ ఉంచండి. మీ పెద్దమ్మాయి గారి కుటుంబాన్ని తప్పక రమ్మని వ్రాయండి. మిగిలిన మర్యాదల విషయంలోకూడా ఏలోపం జరుగదని హామీ ఇస్తున్నాను" అన్నారు.

నాకు ఏమిటో ఇబ్బందిగా వుంది. మా నాన్నగారు ఆ విషయం తనకేమీ పట్టనట్లు కూర్చున్నారు. అమ్మ తటపటా యిస్తూనే డబ్బున్న కవరు ఆయన మా సరస్వతి చేతులో పెట్టారు.

మొత్తంమీద ఏ గొడవలూ లేకుండా ఘనంగానే పెళ్లి జరిగిపోయింది. నేనుచేసిన ఘనకార్యానికి నన్ను పెద్దగా ఎవరూ అభినందించలేదు అలా ఆశించడమే నా పొర బాటు అనుకొన్నాను. మా మొదటిరోజు రాత్రి ...

సరోజ పూవులు జల్లిన మంచం మీద ఒక వారగా కూర్చొని ఉంది. నేను దగ్గరగా వెళ్లి ఆమె ముఖం నావంక తిప్పుకొన్నాను. ఆమె చిరునవ్వుతో నావైపు చూసి తల దించుకొంది. ఆమెతో నా జీవితం తప్పక ఆనందదాయకం కాగలదని నాకు మొదటి రోజునే నమ్మకం కలిగింది.

మూడురోజులూ మూడుక్షణాల్లా గడిచి పోయాయి, ఎన్నో విషయాలు మేము మాట్లాడుకొన్నా మా పెళ్లి విషయం, అంటే కట్నం విషయం ఒకసారికూడ ఆమె ఎత్తలేదు ఆ విషయంలో ఆమె తప్పక నన్ను అభినందిస్తుందని ఆశించిన నేను ఉండబట్టలేక అడిగేశాను.

"సరోజా నేను కట్నం తీసుకోనందుకు మీవాళ్లు ఏమనుకొన్నారు? నువ్వేమను కొన్నావు?"

ఆమెలో నేననుకొన్న రియాక్షనే మీ రాలేదు. కాగా, కొంచెం నిర్లిప్తంగా అంది, "ఏమనుకుంటారు? మీ కిష్టంలేని పని గనుక మీరు చేయలేదు. దాంట్లో అనుకోవ డానికేముంది?"

నేను నిరుత్సాహపడ్డాను.

"అంతేనా? కట్నం లేకుండా నేను నిన్ను చేసుకొన్నందుకు నీకేమీ గొప్పగా లేదూ? సంతోషంగా లేదూ?"

"డబ్బు ఖర్చు తగ్గినందుకు మావాళ్లు సంతోషించారేమో! అయినా అంత ఇవ్వలేని పరిస్థితులలో ఉంటేగదా బాధపడటానికి? ఇంక నా విషయమంటారా! మీరు కట్నం మానేస్తే నాకుగాని, మనకుగాని వచ్చిన లాభమేముంది? ఆ కారణంవల్ల మావాళ్లు ఒక్కచీర ఎక్కువగా కొనలేదు. మీవాళ్లు ఒక్క కాసు బంగారమయినా పెట్టలేదు." ఆమె ముఖంలో నిరాశ స్పష్టంగా కన్పిస్తోంది.

ఇది నేను ఊహించని పరిణామం. నేను తీసుకొన్న నిర్ణయంవల్ల ఆమె కుటుంబానికీ, ఆమెకూ ఎంతో ఆనందం కలిగిఉంటుందని ఆశించాను. కాని ఈ రకంగా ఎప్పుడూ ఆలోచించలేదు. ఆమెకు కలిగిన అసంతృప్తికి నాదే బాధ్యత అయితే అది తొలగించవలసిన బాధ్యత నాదేగదా?

ఆమె మళ్లీ అంది. "మీ రేదో లోకాన్ని ఉద్ధరించాననుకొంటున్నారు. కాని మీ ముందున్న బాధ్యతలు తీర్చుకోవటానికే మీ సంపాదనలో చాల భాగం వెనక వేయవలసి వస్తుందని, మన అవసరాలనూ, సరదాలనూ అన్నింటినీ చంపుకోవాలనీ నాకు అనుక్షణం గుర్తొస్తున్నది. మిమ్మల్ని విమర్శిస్తున్నాననుకోకండి. మిమ్మల్ని బాధించడం నా అభిమతం కాదు. నేను మీ భార్యగా మీ వద్దకు వచ్చిన తరువాత మా వాళ్లకు ఎంతడబ్బున్నా అది మనదవుతుందా? అందులో వాళ్లు సంతోషంగా నాకోసం ఖర్చుపెట్టదలచుకొన్న డబ్బు మీరు వద్దంటే — నిజమే-వాళ్లు సంతోషిస్తారు. కాని రేపెప్పుడయినా అవసరమయినా మనం అడగనూ లేము-వాళ్లకు ఇవ్వాలనీ ఉండదు."

"సరోజా! నీకు మీ కుటుంబ సభ్యురాలిగా అక్కడ ఎప్పుడూ హక్కు వుంటుంది. నేను కట్నం తీసుకోకపోయినా నీకు మీ నాన్నగారి ఆస్తిలో వాటా ఇవ్వ వచ్చుగదా?"

విచిత్రంగా నవ్వింది సరోజ "బలేగా అన్నారండి! నాకు కూడ వాటా యిమ్మని అడగమంటారా! నాలుగువేల కట్నంతో వదిలే దానికి నలభైవేల ఆస్తి యిస్తారా! ఇది జరిగే పనే నంటారా? ఈ వుద్దేశ్యంతోనే మీరు కట్నం వద్దనుకొంటే మీరు పొరబడ్డారనే చెప్పాలి."

"ఛ! ఛ! నేను ఆ వుద్దేశ్యంతో ఎంత మాత్రం అలా చేయలేదు. అసలు నా ఆదర్శం నిన్నుకూడ బాధిస్తుందని నేను కలలో కూడ అనుకోలేదు సరోజా!" నేను బాధపడుతున్నానని గ్రహించింది సరోజ. "నన్ను క్షమించండి మాట వచ్చింది కనుక అన్నాను కాని నేనేమీ బాధపడటం లేదు. ముందు ముందు ఎలా వుంటుందోనని మానాన్నగారు తను ఇద్దామనుకున్న అయిదువేలూ నా పేర బ్యాంకులో వేశారు. మీరు ఏ మాత్రం బాధపడ్డా ఆ డబ్బు మనం వాడుకోవద్దు. ఈ విషయం యింత వరకూ దాచినందుకు నన్ను మన్నించండి" అంది.

నాలో ఏదో లౌకిక జ్ఞాననేత్రం తెరచుకొంటున్నట్లు అనిపిస్తోంది. నా ఆశయానికి అర్థం లేదా! ఎక్కడుంది లోపం?

